# శ్రీ జిల్లా విద్యాశాఖాధికారి, ఖమ్మం వారి ఉత్తర్వులు

ప్రస్తుతం : **శ్రీ కె. రవీంద్రనాథ్‌రెడ్డి,** M.A., B.Ed.

**ఆర్.సి. నెం.20/డిసిఇబి/2015 తేది : 20-03-2015**

**విషయము :** జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగం, ఖమ్మం- వార్షిక పరీక్షలు (యస్.ఎ.-3) సమయ సారణి 1 నుండి 9 వ తరగతుల వరకు మదింపు 2014-2015 గురించి.

సి&డియస్‌సి తెలంగాణ-హైద్రాబాద్ వారి ఉత్తర్వులు ఆర్.సి. నెం. 405/డి/సి&టి/ యస్.సి.ఇ.ఆర్.టి/2015 తేది. 20-03-2015.

★★★★★

పై సందర్భానుసారం ది. 19-03-2015 న డిసిఇబి కార్యాలయము నందు జిల్లా విద్యాశాఖాధికారి ఖమ్మం వారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ క్రింది విధంగా పరీక్షల సమయ సారణి యస్ఎ-3 నిర్వహణ మరియు పరీక్షల అనంతరం తీసుకొనవలసిన కార్యక్రమములను గురించి నిర్ణయించనైనది.

| తేది | పరీక్ష-1 నుండి 5 తరగతులకు (9 గం॥లనుండి 11-30 ని॥ల వరకు) | పరీక్ష-6 మరియు 7 తరగతులకు (2 గం॥లనుండి 4-45 ని॥ల వరకు) | పరీక్ష-8వ తరగతికి (2 గం॥లనుండి 4-45 ని॥ల వరకు) | పరీక్ష-9వ తరగతికి (2 గం॥లనుండి 4-45 ని॥ల వరకు) |
|---|---|---|---|---|
| 1-4-2015 | తెలుగు / ఉర్దూ | తెలుగు / ఉర్దూ (ప్ర॥భా) | గణితం | గణితం పేపర్-1 |
| 2-4-2015 | ఆంగ్లం | హింది / తెలుగు (ద్వి॥భా) | ఫిజికల్ సైన్స్ | గణితం పేపర్-2 |
| 4-4-2015 | గణితం | ఆంగ్లం | సాంఘిక శాస్త్రం | ఫిజికల్ సైన్స్ |
| 6-4-2015 | పరిసరాల విజ్ఞానం | సాంఘిక శాస్త్రం | తెలుగు / ఉర్దూ (ప్ర॥భా) | బయాలజికల్ సైన్స్ |
| 7-4-2015 | - | గణితం | హింది / తెలుగు (ద్వి॥భా) | సాంఘిక శాస్త్రం పేపర్-1 |
| 8-4-2015 | - | జనరల్ సైన్స్ | ఆంగ్లం | సాంఘిక శాస్త్రం పేపర్-2 |
| 9-4-2015 | - | - | బయాలజికల్ సైన్స్ (9గం॥ల నుండి 11-45 వరకు) | (ప్ర॥భా) తెలుగు/ఉర్దూ పేపర్-1 (8-30ని॥లనుండి 11-15 వరకు) మరియు పేపర్-2 (12-00ని॥లనుండి 2-45 వరకు) |
| 10-4-2015 | - | - | - | ఆంగ్లం పేపర్-1 (8-30ని॥లనుండి 11-15 వరకు) మరియు పేపర్-2 (12-00ని॥లనుండి 2-45 వరకు) |
| 11-4-2015 | - | - | - | (ద్వి॥భా) హింది / తెలుగు (8-30ని॥లనుండి 11-15 వరకు) |

- ☛ అన్ని ప్రాధమిక పాఠశాలలు ఉదయం 8-00 గం॥ల నుండి 12-30 ని॥ల వరకు నిర్వహించవలెను.
- ☛ అన్ని ఉన్నత పాఠశాలలు పరీక్షల సమయంలో మధ్యాహ్నం 1-00 నుండి 5-00 గం॥ల వరకు నిర్వహించవలెను.
- ☛ మధ్యాహ్న భోజన పథకం ప్రతిరోజు నిర్వహించవలెను.
- ☛ అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ది.27-3-2015 నుండి సంబంధిత కీ సెంటర్లనుండి ప్రశ్నాపత్రముల బండిల్స్‌ను తీసుకొన వలెను.
- ☛ అన్ని మండలములకు సంబంధించినవారు డిసిఇబి వారు నిర్ధేశించిన ప్రకారం పరీక్షలను నిర్వహించవలెను. లేని యడల జి.ఓయంఎస్ నెం. 1 ప్రకారం పాఠశాల రద్దుకు సిఫార్సు చేయబడును.
- ☛ ఉపాధ్యాయులందరు ప్రతిరోజు తమ విషయములకు సంబంధించిన పరీక్ష పూర్తి అయిన తరువాత ఆయా జవాబు పత్రములను దిద్ది మార్కులను గ్రేడులను ప్రధానోపాధ్యాయులకు అందజేయవలెను.

☛ త్రిప్పి చూడుము.

ప్రధానోపాధ్యాయులు అన్ని విషయముల మార్కులను మదింపు చేసి తగిన ప్రొఫార్మానందు అనగా పాఠశాలకు సంబంధించిన అన్ని తరగతుల కృతార్థుల వివరములను ప్రాథమిక పాఠశాలల వారు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు మరియు మండల విద్యాశాఖాధికారులకు అదే విధంగా ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపవిద్యాశాఖాధికారులకు ది. 22-04-2015 లోపుగా అందజేయగలరు.

**పరీక్షల అనంతరము పాఠశాలలో చేపట్టవలసిన కార్యక్రమములు :**

**ప్రాథమిక పాఠశాలలు :**

☞ గ్రంథాలయంలో బాల సాహిత్యమును పిల్లలచే చదివించుట, వ్రాయించుట.

☞ ప్రతి పాఠశాలయందు ప్రతి రోజు పరీక్షానంతరం విద్యార్థులనుండి టెక్ట్ బుక్స్ సేకరించి పాఠశాలలో బుక్‌బ్యాంక్ నిర్వహించవలెను.

☞ విద్యలో వెనుకబడిన విద్యార్థులకు వ్రాయించుట, చదివించుట, తెలుగు, గణితము నకు సంబంధించిన ప్రాథమిక ఉపాధ్యాయులు నల్ల బల్లపై వ్రాసి విద్యార్థులకు అవగాహన కలుగ జేయవలెను.

☞ తెలుగు నందు - వర్ణమాల, గుణింతములు.

☞ ఆంగ్లం నందు - బొమ్మలను చూసి మాట్లాడుట, పేర్లు వ్రాయుట.

☞ గణితం నందు - 1 నుండి 10 ఎక్కములు మరియు చతుర్విధ ప్రక్రియలు.

**ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలలు యందు :**

☞ ప్రతి పాఠశాలయందు ప్రతి రోజు పరీక్షానంతరం విద్యార్థులనుండి టెక్ట్ బుక్స్ సేకరించి పాఠశాలలో బుక్‌బ్యాంక్ నిర్వహించవలెను.

☞ ఆయా తరగతులకు సంబంధించిన విషయ జ్ఞానము అందరు విద్యార్థులు పొందునట్లుగా తయారు చేయవలెను.

☞ విషయజ్ఞానము పొందినవారికి తరువాత తరగతికి సంబంధించిన పాఠ్యాంశములకు సంబంధించి ప్రాథమికస్థాయి జ్ఞానము కలుగ జేయవలెను.

☞ భాషా విషయములకు సంబంధించి పదములు డిక్టేషను, చిన్న చిన్న కథలు వ్రాయుట, బొమ్మలు గుర్తించి భాగములు చెప్పుట మరియు వ్రాయుట చేయవలెను.

☞ భాషేతర విషయములు గణితము, చతుర్విధ ప్రక్రియ, సామాన్య శాస్త్రం ఆ తరగతికి సంబంధించిన ఆర్.యం.యస్.ఎ. ద్వారా సేకరించిన సైన్స్ ల్యాబ్ పరికరములు గుర్తించుట, చిన్న చిన్న ప్రయోగములు చేయుట, సాంఘిక శాస్త్రంలో వార్తా పత్రికలలోని జాతీయ, అంతర్జాతీయ సమాజ సంబంధమైన (ఉదా॥ కాకతీయ మిషన్, వాటర్ గ్రిడ్, విద్యుత్ పంపకాలు మొ॥నవి.) విషయములపై డిబేట్, వ్యాస రచన మరియు క్విజ్ కార్యక్రమములు చేపట్టవలెను.

☞ అన్ని తరగతుల విద్యార్థులకు నీతి కథలు, మానవీయ సంబంధాలు ప్రతీరోజు అవగాహన కలుగ జేయవలెను.

☞ ప్రధానోపాధ్యాయులు ది. 22-04-2015న ఆ తరగతుల ఉపాధ్యాయుల ద్వారా ప్రగతి పత్రములను తల్లి దండ్రుల సమావేశము ఏర్పరచి, వారికి అందజేసి పిల్లల జ్ఞానమును వారితో మరియు యస్.యం.సి. సభ్యులతో మరుసటి సంవత్సరమునకు సంబంధించి కార్యక్రమములను చర్చించి ఆమోదింపచేయవలసినదిగా కోరనైనది.

☞ ది. 23-04-2015 పాఠశాల తరగతుల వారీగా కృతార్థుల వివరములను నోటీస్ బోర్డుపై అంటించవలెను.

☞ పాఠశాలయందు అన్ని స్టాకు రిజిష్టర్లను వేరొక ఉపాధ్యాయునిచే తనిఖి చేయించి ప్రధానోపాధ్యాయులు సంతకం చేయవలెను.

☞ ది. 23-04-2015 న పాఠశాల చివరి పనిదినము.

☞ పాఠశాల పున: ప్రారంభము ది. 12-06-2015.

పై విషయముల అన్ని యాజమాన్యముల ప్రధానోపాధ్యాయులు గమనించి తప్పక అనుసరించ వలసినదిగా ఆదేశించనైనది.

జిల్లా విద్యాశాఖాధికారి,
ఖమ్మం

దీని ప్రతి :
ఉప విద్యాశాఖాధికారులకు,
మండల ఉపవిద్యాశాఖాధికారులకు మరియు
సెక్రటరీ, జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగం, ఖమ్మం.